**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పథం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మెయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382

www.aksharavelugu.com

# అక్షర వెలుగు

జనం కోసం - మన అక్షరం

తెలుగు దిన పత్రిక

ఆది వారం
08. 05. 2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
సంపుటి - 01, సంచిక-73
పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :
గోసుకొండ పృధ్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## కాంగ్రెస్ ఔట్ డేటెడ్ పార్టీ




- రాహుల్ ఏ హోదాలో తెలంగాణకు వచ్చారు
- ఆయన ఓ రాజకీయ అజ్ఞానిగా మాట్లాడారు
- ఏ పార్టీకి తొత్తుగా ఉండాల్సిన ఖర్మ పట్టలేదు
- సోనియా రిమోట్ కంట్రోల్ పాలన చేయలేదా
- యువరాజుగా చలామణి అవుతున్నదే నీవు
- ఇది టెన్ జన్‌పథ్ కాదు.. తెలంగాణ జనపథం
- వరంగగల్ డిక్లరేషన్ పాతచింతకాయ పచ్చడి
- దమ్ముంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయండి
- కెసిఆర్ నియంత అయితే రేవంత్ లాంటి వారు బయట తిరిగేవారా
- వరగంల్లో మీడియా సమావేశంలో నిప్పులు చెరిగిన కెటిఆర్

**వరంగల్, మే 7 (అక్షర వెలుగు):** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఓ అజ్ఞాని అని మంత్రి కేటీఆర్ విమర్శించారు. రాహుల్ ఏ హోదాలో తెలంగాణకు వచ్చాడో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఔట్‌డేటెడ్ పార్టీ అని, సొంత ప్రధాని తెచ్చిన ఆర్డినెన్స్‌ను గౌరవించలేని వ్యక్తి రాహుల్ అంటూ దుయ్యబట్టారు. రిమోట్ కంట్రోల్ పాలన ఎవ్వరిదని ప్రశ్నించిన కేటీఆర్.. మమ్మీ చేతిలో రిమోట్ ఉంటే, డమ్మీ చేతిలో పాలన ఉంటుందని వ్యంగ్యస్త్రాలు సంధించారు. మన్మోహన్ సింగ్‌ను రిమోట్ పాలించింది మీరు కాదా అని నిలదీశారు. కాంగ్రెస్ అంటేనే స్కాం పార్టీ, కాంగ్రెస్ ఆలిండియా అలిగేషన్ పార్టీ అంటూ విమర్శలు గుప్పించారు. ఏ పార్టీకీ బీటీమ్, సీ టీమ్‌గా ఉండాల్సిన ఖర్మ టీఆర్ఎస్‌కు పట్టలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అలాగే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవాలని ఎవరు కూడా కోరుకోరని అన్నారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఇది టెన్ జన్‌పథ్ కాదు.. తెలంగాణ జనపథం అని రాహుల్‌కు కేటీఆర్ చురకలంటించారు. రాహుల్ గాంధీ.. మీరు చెప్పిందల్లా నమ్మడానికి, పరిజ్ఞానం లేని మాటలను విశ్వసించడానికి ఇది టెన్ జన్‌పథ్ కాదు.. ఇది చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ జనపథం. ఇక్కడ మీరు ఆడిచ్చినట్టు ఆడటానికి ఎవరూ లేరు. కాంగ్రెస్ నాయకుల్లాగా అవగాహన లేని వారు ఇక్కడ ఎవరూ లేరు. కాంగ్రెస్ పార్టీ గురించి తెలంగాణ ప్రజలకు బాగా తెలుసని కేటీఆర్ పేర్కొన్నారు. వరంగల్‌లో ఏర్పాటు చేసిన 3వ

## దేశసరిహద్దులను కాపాడే వారికి ప్రాధాన్యం

సౌకర్యాల కల్పనలో వారికే పెద్దపీట: రాజ్‌నాథ్



**న్యూఢిల్లీ, మే 7 (అక్షర వెలుగు):** దేశ సరిహద్దులను కాపాడేవారికి గరిష్ఠ స్థాయిలో సదుపాయాలను కల్పించడానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. బోర్డర్‌రోడ్స్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కార్యక్రమంలో శనివారం ఆయన మాట్లాడుతూ, తమ ప్రభుత్వ సమగ్ర రక్షణ వ్యూహంలో చాలా ప్రధానమైనది సరిహద్దు ప్రాంతాలను అభివృద్ధి చేయడమేనని చెప్పారు.దేశ భద్రత కోసం పగలు, రాత్రి తేడా లేకుండా నిరంతరం పని చేసేవారికి గరిష్ఠ స్థాయిలో సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. దేశ సరిహద్దులను వీరు కాపాడుతున్నారని పేర్కొన్నారు. దేశ సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్న బీఆరోఓను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఈశాన్య ప్రాంతాల అభివృద్ధిని 3వ

## మన యుద్ధం ఇక కెసిఆర్‌తోనే



- వచ్చే ఎన్నికల్లో పోటీ టీఆర్ఎస్‌తోనే
- కెసిఆర్‌కు ధనబలం ఉన్నా..ప్రజా బలం లేదు
- తెలంగాణ ఆకాంక్షలను కాలరాసిన కెసిఆర్
- కాంగ్రెస్ కుటుంబ సమస్యలను అంతర్గతంగానే చర్చించాలి
- పత్రికలకు ఎక్కితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు
- క్షేత్రస్థాయిలో ప్రజలతో కలిసి పనిచేసే వారికే పార్టీ టిక్కెట్లు
- గాంధీభవన్‌లో సభ్యత్వ సమన్వయకర్తలతో రాహుల్ స్పష్టీకరణ

- రెండోరోజూ బిజీగా రాహుల్ పర్యటన
- తెలంగాణ ఉద్యమకారులతో చర్చ
- సంజీవయ్య పార్కులో దామోదరంకు నివాళి
- చంచల్‌గూడ జైలులో ఎన్ఎస్యూఐ నేతలకు పరామర్శ
- రాహుల్ రాకతో చంచల్‌గూడ జైలు వద్ద భారీ భద్రత
- కాంగ్రెస్ నేతలతో కలిసి వచ్చిన రాహుల్
- జైలులో రాహుల్‌తో పాటు భట్టికి మాత్రమే అనుమతి

3వ

## సామాన్యులకు మరోమారు కేంద్రం షాక్

గ్యాస్ సిలిండర్ దర మరో 50 వడ్డింపు • ధరల పెంపుపై మండిపడ్డ కాంగ్రెస్



**న్యూఢిల్లీ, మే 7 (అక్షర వెలుగు):** కేంద్రంలోని బీజేపీ సర్కార్ మరోసారి సామాన్యులకు షాకిచ్చింది. ఈ నెల 1న కమర్షియల్ సిలిండర్ ధరలు పెంచిన ప్రభుత్వం.. ఈసారి గృహావసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్‌పై వడ్డించింది. 14 కేజీల సిలిండర్‌పై రూ.50 పెంచుతూ దేశీయ ఇంధన కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. దీంతో గ్యాస్ సిలిండర్ ధర రూ.1052కు చేరింది. దీనికి డెలివరీ బాయ్స్ తీసుకునే రూ.30 కలిపితే రూ.1082 అవుతుంది. పెంచిన ధరలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించాయి. గృహావస రాలకు వినియోగించే సిలిండర్ ధరను మార్చి 22న పెంచిన విషయం తెలిసిందే. ఈ నెల 1న కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను భారీగా పెంచిన విషయం తెలిసిందే. 19 కిలోల సిలిండర్‌పై ఒకేసారి రూ.250 వడ్డించాయి. దీంతో సిలిండర్ ధర రూ.2460కు పెరిగింది. వారం 2వ

## అక్షరాస్యతను వందశాతం పెంచుదాం

రూ.7,300 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

ఒక్కో స్టూడెంట్‌పై రూ.1.20లక్షలు ఖర్చు చేస్తున్నాం

విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**నాగర్‌కర్నూల్, మే 7 (అక్షర వెలుగు):** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను రూ.7,300 కోట్లతో మన ఊరు- మన బడి' పథకం కింద అభివృద్ధి చేస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రాష్ట్రంలో 2వ

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు

గెలిచిన ఎమ్మెల్యేలు టిఆర్ఎస్‌లో చేరుతారు • రాహుల్ పర్యటనపై మండిపడ్డ బిజెపినేత లక్ష్మణ్



**న్యూఢిల్లీ, మే 7 (అక్షర వెలుగు):** కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చెయ్యని పనులు ఇప్పుడు చేస్తామనంటే నమ్మడానికి ఎవరు సిద్ధంగా లేరని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణలో రాహుల్ టూర్‌పై లక్ష్మణ్ స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ఢిల్లీలో లేదు, గల్లీలో లేదని... రెండు రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైందని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారానే తెలంగాణ రైతులకు, నిరుద్యోగు లకు మేలు జరుగుతుందని చెప్పారు. టీఆర్ఎస్‌తో పొత్తుల చరిత్ర కాంగ్రెస్‌దని వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్‌తో బీజేపీ ఏనాడు పొత్తు పెట్టుకోలేదు, పెట్టుకోదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు ఓటేసినా టీఆర్ఎస్‌కే చెల్లుతుందన్నారు. గెలిసిన వాళ్ళందరూ 2వ

## ప్రపంచస్థాయి ఆలయంగా యాదాద్రి

చిన్న సమస్యలను భూతద్దంలో చూపే యత్నం


భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు

సౌకర్యాల కల్పనపై అధికారులతో మంత్రి సమీక్ష



**హైదరాబాద్, మే 7 (అక్షర వెలుగు):** రాజకీయ లబ్ది కోసం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రిపై విమర్శలు చేయడం సరికాదని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. చిన్న చిన్న సమస్యలను కూడా భూతద్దంలో చూపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, పవిత్రమైన ఆలయ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు.ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మినర్సింహా స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యాల కల్పన, ప్రస్తుతం 2వ

## మనసుకవి ఆచార్య ఆత్రేయ



**నెల్లూరు, మే 7 (అక్షర వెలుగు):** ఆత్రేయుడు అంటే చంద్రుడు అని కూడా అర్థం. మబ్బుల చాటున చందమామ దోబూచులాడినట్లు ఆత్రేయ రాసిన కొన్ని సినిమా పాటల వెనుక ఆయన ఆంతర్యాన్ని, అనుభవాన్ని, అన్వేషణలు కలబోసి ఉంటాయి. సినిమా పాటల్లో తేలికైన పదాలతో ఎంత 2వ

## టెక్స్‌టైల్ పార్క్‌కు మంత్రి కెటిఆర్ శంకుస్థాపన



**వరంగల్, మే 7 (అక్షర వెలుగు):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటించారు. గీసుకొండ మండలం హవేలీలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ఏర్పాటు చేస్తున్న కైటెక్స్ టెక్స్‌టైల్ పరిశ్రమకు భూమిపూజ చేశారు. రూ.1200 కోట్లు పెట్టుబడితో ఏర్పాటుచేయనున్న ఈ సంస్థలో 11,100 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం 187 ఎకరాల భూమిని కేటాయించింది. అనంతరం మిషన్ భగీరథ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు.

## పోచారం అభయారణ్యంలో వేటగాళ్ల కదలికలు

ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కామారెడ్డి, మే 7 (అక్షర వెలుగు):** పోచారం అభయారణ్యంలో వేటగాళ్ల కదలికలు కలకలం సృష్టించాయి. జిల్లాలోని లింగంపేట మండలం కోమట్‌పల్లి సమీపంలో జింకలతో వేటగాళ్లు పట్టుబడ్డారు. శనివారం ఉదయం అభయారణ్యంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారు ప్రయాణిస్తున్న కార్లలో జింకలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. రెండు కార్లను సీజ్ చేశారు. నిందుతులు హైదరాబాద్‌కు చెందిన వారిగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కర్నాటకలో సిఎం పదవికి 2500 కోట్లు కావాలంట

నడ్డాను ఉద్దేశించి కెటిఆర్ సెటైర్

**హైదరాబాద్, మే 7 (అక్షర వెలుగు):** ఇటీవలి కాలంలో జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలపై మంత్రి కేటీఆర్ విరుచుకుపడుతున్నారు. ఇప్పటికే బీజేపీ నేతలనుద్దేశించి.. రాజకీయ పర్యాటకులు వస్తుంటారు.. పోతుంటారు.. సీఎం కేసీఆర్ ఇక్కడే ఉంటారు అని ట్వీట్ చేసిన కేటీఆర్... తాజాగా.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను ఉద్దేశించి మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. కర్నాటకలో సీఎం కావాలంటే రూ.2500 కోట్లు అడుగుతున్నారట అని ఎద్దేవా చేశారు. రూ.2500 కోట్లు కావాలన్నారని మీ పార్టీ ఎమ్మెల్యే చెబుతున్నారన్నారు. 40 శాతం కమీషన్ ఇవ్వాలని 2వ

## రాహుల్ రైతు డిక్లరేషన్‌పై టిఆర్ఎస్ ఎదురుదాడి

- రాహుల్‌కు వడ్లు ఎడ్లు తెలియవన్న కెటిఆర్
- పంజాబ్ రైతులే ఈడ్చి తన్నారంటూ హరీష్ విమర్శలు
- పంజాబ్‌లో తన్నితే తెలంగాణలో డ్రామాలన్న మంత్రి నిరంజన్
- కాంగ్రెస్ అవినీతి రాజకీయాలకు పెట్టింది పేరు అన్న బాల్క సుమన్



**హైదరాబాద్, మే 7 (అక్షర వెలుగు):** రాహుల్ పర్యటన టిఆర్ఎస్‌లో కాకరేపుతోంది. రాహుల్ ప్రసంగంపై పనిగట్టుకుని నేతలు విమర్శలకు దిగారు. రాహుల్ ప్రసంగంతో పాటు టిఆర్ఎస్‌పై చేసిన విమర్శలు ఆ పార్టీనేతలను సూటిగా తాకాయి. దీంతో నేతలంతా ఎక్కడిక్కడ విమర్శలకు పదును పెట్టారు. తెలంగాణ అభివృద్ధి గురించి రాహుల్‌కు ఏం తెలుసంటూ విమర్శలు గుప్పించారు. రాహుల్‌ను, కాంగ్రెస్‌ను ఎండగట్టే క్రమంలో ఘాటుగా విమర్శలు చేశారు. మంత్రులు హరీష్ రావు, కెటిఆర్,నిరంజన్ రెడ్డి,తలసాని శ్రీనివాసయాదవ్ తదితరులు వరుసబెట్టి దెప్పిపొడుపులు సంధించారు. రాహుల్ రాసిచ్చిన ప్రసంగం చదివాడని, ఆయనకు ఎడ్లు, వడ్లు తెలియదని కెటిఆర్ అన్నారు. ఇలాంటి వాళ్లు వచ్చిపోతుంటారని, మనం భయపడాల్సింది లేదంటూనే రైతుల వద్దకు వెళ్లి చేస్తున్న అభివృద్ధిని వివరించాలన్నారు. ఇకపోతే కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్‌ను పంజాబ్ రైతులే నమ్మలేదని, చైతన్యవంతులైన తెలంగాణ రైతులు ఎలా నమ్ముతారని రాహుల్ గాంధీని మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. అది రైతు సంఘరణ సభ కాదని, రాహుల్ సంఘర్షణ సభ అని తెలంగాణ ప్రజానీకం భావిస్తున్నదని చెప్పారు. వ్యవసాయ ప్రాధాన్య రాష్ట్రమైన పంజాబ్ రైతాంగమే మిమ్మల్ని ఈడ్చి తన్నిందని ట్విటర్ వేదికగా రాహుల్ గాంధీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 3వ

## 9నుంచి పాలిసెట్ దరఖాస్తు పక్రియ

**హైదరాబాద్, మే 7 (అక్షర వెలుగు):** పాలిసెట్ దరఖాస్తు పక్రియ సోమవారం నుంచి ప్రారంభం కానుంది. ఆన్‌లైన్ దరఖాస్తులు మే 9 సోమవారం నుంచి జూన్ 4 వరకు అందుబాటులో ఉంటాయని పాలిసెట్ కన్వీనర్ డాక్టర్ శ్రీనాథ్ వెల్లడించారు. జూన్ 5 వరకు రూ.100 ఆలస్య రుసుముతో అప్లయ్ చేసుకోవచ్చని తెలిపారు. అదేనెల 30న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని చెప్పారు. పరీక్ష ముగిసిన 12 రోజులకు ఫలితాలను విడుదల చేస్తామని వెల్లడించారు. పాలిసెట్ ద్వారా రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీలు, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ, పీవీ నరసింహారావు వెటర్నరీ వర్సిటీ, 2వ

## మీరున్నారనే ధైర్యంతోనే వరి వేశా

మంత్రికి రైతు సమాధానం

**సూర్యాపేట, మే 7 (అక్షర వెలుగు):** జిల్లాలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగ దీశ్ రెడ్డి తన కాన్వాయ్‌ను ఆపి ఓ రైతుతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్ రెడ్డి, రైతు మధ్య ఆసక్తికర



సంభాషణ కొనసాగింది. మహబూ బాబాద్‌కు వెళ్లిన మంత్రి తిరిగి వస్తుండగా నూతనకల్ మండలం ఎర్రపాడు వద్ద పొలం నుంచి వస్తున్న రైతును గమనించి 2వ

## పసుపు బోర్డుపై చిత్తశుద్ధ లేని అర్వింద్

కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

**హైదరాబాద్, మే 7 (అక్షర వెలుగు):** పసుపు బోర్డు తెస్తానని ప్రజలను వంచించిన అర్వింద్ మాట నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మండిపడ్డారు. దౌర్భాగ్యపు ఎంపీ అర్వింద్ అనీ, మహిళలను గౌరవించే సంస్కారం ఆయనకు లేదంటూ విమర్శించారు. ఎమ్మెల్యే 2వ

అక్షర వెలుగు
తెలుగు దిన పత్రిక
ఆది వారం | 08 | మే | 2022
www.aksharavelugu.com


## శనిగకుంట ఇండ్లు కాలిపోయిన బాధిత కుటుంబాలను పరామర్శించిన అదిలాబాద్ బిజెపి ఎంపీ సోయం బాబురావు




**ములుగు, మే 7 (అక్షర వెలుగు):** మంగపేట మండల కేంద్రంలోని శనిగకుంట గ్రామంలో కొద్దిరోజుల క్రితం ప్రమావశాత్తూ ఇండ్లు కాలిపోయి రోడ్డుపై పడ్డ ఆదివాసీ కుటుంబాలను బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు సోయం బాబురావు గారు బాధిత కుటుంబాలను పరామర్శించి అమెరికా తానా వారి అభయ ఫౌండేషన్ మరియు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు పంపించిన కిచెన్ కిట్ వంటగిన్నెల సామగ్రి ను బాధిత కుటుంబాలకు ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్ నాయక్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈసందర్భంగా సోయం బాబురావు గారు మాట్లాడుతూ శనిగకుంట పూర్తిగా ఆదివాసీలు నివసిస్తున్న గ్రామం వీరు పొద్దెల్లి కష్టం చేస్తేగాని సాయంత్రం పూట గడవని పరిస్థితి ఇటువంటి నిరుపేద ఆదివాసీలు నివసిస్తున్న గ్రామంలో 33 ఇండ్లు 44 కుటుంబాలు ప్రమాదవశాత్తు కాలిపోయి ఇంటితో పాటు వడ్లు దాచుకున్న డబ్బులతో సహా దగ్ధం అయి రోడ్డున పడ్డా కుటుంబాలకు 15 లక్షల ఎక్స్ గ్రెసియా మరియు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు అలాగే ఇట్టి విషయం జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో గారితో మాట్లాడి ఇండ్లు మంజూరు అయ్యేలా చర్చిస్తాని అన్నారు అట్లాగే కేంద్ర ట్రైబల్ మినిస్టర్ అర్జున్ ముండా గారితో సమాచారం అందించి బాధితులకు న్యాయం చేయడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ గారు గిరిజన మోర్చా రిసెర్చ్ పాలసీ భూక్య రాజు నాయక్ జిల్లా సీనియర్ నాయకులు మంగపేట మండల ఇంచార్జి తక్కెల్ల పెల్లి దేవేందర్ రావు సిరికొండ బలరాం జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు అడప భిక్షపతి కొండూరి నరేష్ జిల్లా కార్యదర్శి పొదేం రవీందర్ మండల అధ్యక్షులు యర్రంగాని వీరన్ కుమార్ గండేపల్లి సత్యం మల్లెల రాంబాబు కందుల రామ్ కిషోర్ అట్లూరి రఘు రాం గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు జబ్బ సమ్మయ్య మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహ్మద్ యాకుబ్ పాషా దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కావిరి అర్జున్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జీనుకుల కృష్ణాకర్ రావు మరియు వివిధ మోర్చాల జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మలక్‌పేటలోని వాణి ఆస్పత్రిలో అగ్నిప్రమాదం




**హైదరాబాద్, మే 7 (అక్షర వెలుగు):** మలక్‌పేట్‌లోని సలీమ్‌నగర్‌లో గతంలో ఫర్హాత్ నర్సింగ్‌హోమ్‌గా పిలిచే శ్రీవాణి ఆసుపత్రిలో శనివారం అగ్నిప్రమాదం జరిగింది. అగ్నిమాపక నియంత్రణ గది వేగంగా పని చేయడంతో, 19 మందిని విజయవంతంగా ఆసుపత్రి నుండి రక్షించారు. ఉదయం 7.30 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగినట్లు జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గంట వ్యవధిలో మూడు ఫైర్ ఇంజన్లు, రెండు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీమ్ మరియు ఒక అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఆసుపత్రిలో ర్యాంప్ ఉన్నందున, రెస్క్యూ ఆపరేషన్ సులువుగా జరిగిందని ఆయన తెలిపారు..

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తుల పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి

### వైయస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి




**ములుగు, మే 7 (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలోని వైయస్సార్ తెలంగాణ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల గా పాత డిఎస్పి భవనం మరియు స్థలాన్ని కబ్జా చేసి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైయస్ఆర్ తెలంగాణ పార్టీ తరపున ములుగు జిల్లా అధ్యక్షుడు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి అధికారులను డిమాండ్ చేస్తూ ప్రభుత్వ భూములు కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు భూములను కబ్జా చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి ఉందన్నారు అధికారులు కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నారా అని ప్రశ్నించారు ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులే చూసి చూడనట్లు వ్యవహరించడం కబ్జాదారుల ప్రోత్సహించడమే అని అన్నారు ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు అన్న తిరుపతి జిల్లా ప్రచార కార్యదర్శి ఏస్కిక బిక్షపతి పారనందుల రమేష్ మహమ్మద్ ఖాదర్ మర్రి మధు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను కాంగ్రెస్ ఇవ్వలే



### కెసిఆర్ కొట్లాడి తెచ్చిండన్న మంత్రి తలసాని

### సోనియా ఏమన్న ప్రధానా ఇవ్వడానికన్న జీవన్ రెడ్డి

హైదరాబాద్, మే 7 (ఆర్ఎన్ఎ): తెలంగాణ ఇచ్చానని చెప్పుకుంటున్న రాహుల్ వ్యాఖ్యలపై మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ మండిపడ్డారు. తెలంగాణ కోసం కెసిఆర్ పోరాడారని, చావునోట్లో తలపెట్టి తెచ్చుకున్నారని అన్నారు. ఇందులో కాంగ్రెస్ ఇచ్చిందేమీ లేదన్నారు. రైతు సంఘర్షణ... కాంగ్రెస్ అంతర్గత సభ లాగా ఉందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మద్దతు ధర ఇస్తామని చెప్పారు కానీ అది రాష్ట్రానికా లేక దేశానికా అనేది చెప్పలేదన్నారు. 40 ఏళ్ల పాటు కాంగ్రెస్ పాలించిందని.. అప్పుడెందుకు ఇవ్వలేదన్నారు. రైతులను ఆదుకునేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు తీసుకొచ్చిందన్నారు. కాళేశ్వరం బెస్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని గుర్తింపు వచ్చింది. రైతులకు అది చేస్తాం.. ఇది చేస్తాం అని చెప్తున్నారు. వీళ్లేమైన స్టడీ చేసి మాట్లాడుతున్నారా లేదా తెలియదు. టూరిస్టుల్లాగా వచ్చి మాట్లాడుతున్నారు. నడ్డా, రాహుల్ గాంధీ సభలకు పర్మిషన్ ఇచ్చారు. కొన్ని చోట్లా అక్కడి పరిస్థితులు అక్కడి ఇన్‌చార్జిలు అనుమతులు ఇవ్వాలి. ఓయూలో పరీక్షలు జరుగుతున్నాయి. డిస్టర్బ్ చేయొద్దని వీసీ అనుమతి ఇవ్వలేదు. జైల్లో అధికారులు అనుమతి ఇవ్వాలి. అది వాళ్ల పరిధిలో ఉన్న అంశం. ప్రభుత్వానికి ఏం సంబంధం? తెలంగాణ మీరు ఇవ్వలేదు, కేసీఆర్ తెచ్చుకున్నారు. చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ తెలంగాణ సాదించుకున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ది రైతు సంఘర్షణ సభ కాదని...కాంగ్రెస్ కొట్లట సభ అని టీఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఆయన రాహుల్ గాంధీ కాదని...రాజరికపు గాంధీ అని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ డిక్లరేషన్ కాదు..ఫ్రస్టేషన్ అని అన్నారు. కాంగ్రెస్ అంటే ఇండియన్ నేషనల్ క్లబ్ పార్టీ అని తెలిపారు. ఢిల్లీ వాసి రాహుల్... గల్లీలో సన్నాసి రేవంత్‌ను ఏం మాట్లాడాలని అడుగుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అంటే పెండింగ్ ప్రాజెక్టులు.. కేసీఆర్ అంటే రన్నింగ్ ప్రాజెక్టులని చెప్పుకొచ్చారు. రాహుల్ ది ఐ రన్ లెగ్... ఆయన ఎక్కడ సభ పెట్టినా అక్కడ కాంగ్రెస్ ఔట్ అన్నారు. రాహుల్ ఏ హోదాలో వచ్చావు... నువ్వు ఏమైనా కాంగ్రెస్ అధ్యక్షుడివా అని ప్రశ్నించారు. రాహుల్ ఎలా డిక్లరేషన్ ప్రకటిస్తారని నిలదీశారు. రాజగోపాల్ రెడ్డి మీటింగ్ కు గైర్హాజరు అయ్యారన్నారు. రాష్ట్రానికి అనేక మంది టూరిస్టులు వస్తున్నారని....వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. కాంగ్రెస్‌కు గ్యారంటీ... వారంటీ రెండూ లేదన్నారు. జలయజ్ఞం పేరిట ధనయజ్ఞం చేశారని ఆరోపించారు. మీది మొబిలైజేషన్..మాది సోషలైజేషన్. ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మరు. సోనియా ప్రధాన మంత్రా...ఆమె తెలంగాణ ఇవ్వడానికి అంటూ జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.




# నయన్, విఘ్నేష్‌ల పెళ్లికి కుదరిన ముహూర్తం



### తిరుపతి వేదికగా జూన్ 9న పెళ్లి

కోలీవుడ్ ప్రేమ జంట నయనతార, విఘ్నేష్ శివన్‌లు పెళ్ళికి ముస్తాబవుతున్నారు. ఏడేళ్ళ నుంచి డేటింగ్‌లో ఉన్న ఈ జంట త్వరలో పెళ్ళి పీటలెక్కబోతుంది. తాజాగా ఈ ప్రేమ పక్షులు పెళ్ళికి మూహూర్తం ఫిక్స్ చేసుకున్నారు. వీరిద్దరు తిరుమలలో శ్రీవారి సన్నిధిలో జూన్ 9వ తేదీన మూడు ముళ్ళ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. దీని కోసం వీరిద్దరూ తమ పెళ్లి కోసం వేదికను బుక్ చేసుకోవడానికి తిరుమలలో పర్యటించారు.. శ్రీవారిని దర్శించుకున్నారు.ఇక సినిమాల విషయానికి వస్తే ఇటీవలే నయనతార నటించిన 'కతువాకుల రెండు కాదల్' విడుదలై మంచి విజయం సాధించింది. ఈ చిత్రానికి విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించాడు. ఈమె తెలుగులో మెగాస్టార్‌తో కలిసి 'గాడ్‌ఫాదర్' చిత్రంలో నటిస్తుంది. హిందీలో అట్లీ-షారుఖ్ కాంబోలో తెరకెక్కుతున్న సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. వీటితో పాటుగా తమిళంలో రెండు సినిమాలు మలయాళంలో ఒక సినిమాలో నటిస్తుంది. ఇక విఘ్నేష్ శివన్ అజిత్‌తో తన తదుపరి చిత్రాన్ని చేయనున్నాడు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటుంది.

# సర్కారువారి పాటకు ఎపిలో పెరగనున్న ధరలు

### టిక్కెట్లు పెంచుకునేలా ప్రభుత్వం అనుమతి

సూపర్ స్టార్ మహేశ్ బాబు, అందాల భామ కీర్తి సురేష్ జంటగా నటించిన సర్కారువారి పాట సినిమాకు సంబంధించి టికెట్ల రేట్ల పెంపునకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నన్ ఇచ్చింది. ఈ నెల 12న విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించి 10 రోజుల పాటు టికెట్లపై రూ.45 మేర పెంచుకోవచ్చంటూ ఏపీ ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఈ మేరకు శుక్రవారం రాత్రి ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఏపీలో రాధే శ్యామ్, ఆర్.ఆర్.ఆర్, ఆచార్య సినిమాల తరహాలో సర్కారు వారి పాట సినిమాకు కూడా థియేటర్ యాజమాన్యాలు టిక్కెట్ రేట్లు పెంచనున్నాయి. గతంలో జగన్ దగ్గరకు వెళ్లి సినిమా టిక్కెట్ రేట్లు పెంచాలని అభ్యర్థించడంతో ఆయా హీరోలు నటించిన సినిమాలకు ప్రభుత్వం టిక్కెట్ రేట్లు పెంచుకోవచ్చని అనుమతులు ఇస్తోంది. ఈ క్రమంలోనే సర్కారువారి పాట సినిమా యూనిట్ కూడా ఏపీ ప్రభుత్వాన్ని టికెట్ల రేట్ల పెంపునకు అభ్యర్థించింది. ఈ అభ్యర్ధనను పరిశీలించిన ఏపీ సర్కారు? సర్కారువారి పాట సినిమా టికెట్ల రేట్ల పెంపునకు అనుమతి మంజూరు చేసింది. దీంతో సర్కారు వారి పాట చిత్ర యూనిట్ ఏపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక సర్కారు వారి పాట విషయానికి వస్తే.. ఎస్ ఎస్ థమన్ సంగీతం అందించగా.. నదియా, సముద్ర ఖని, వెన్నెల కిషోర్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. ఇక ఈ చిత్రాన్ని జీఎంబీ ఎంటర్‌టైన్మెంట్, మైత్రీ మూవీ మేకర్స్, 14 రీల్స్ ప్లస్ బ్యానర్లపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్, రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు.






# కన్నడ నటుడు మోహన్ జునేజా కన్నుమూత

ప్రముఖ కన్నడ నటుడు మోహన్ జునేజా కన్నుమూశాడు. గత కొంత కాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్న మోహన్ బెంగుళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో తెల్లవారుజామున తుది శ్వాస విడిచాడు. సిరీయల్ యాక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన మోహన్ అనతికాలంలోని సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి మంచి నటుడుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇప్పటివరకు ఈయన దాదాపుగా 100కు పైగా సినిమాలలో నటించాడు. చివరగా ఈయన కేజీఎఫ్ చాప్టర్-2 లో నటించాడు. మోహన్ మరణం పట్ల కన్నడ పరిశ్రమ తీవ్ర దిగ్భాం÷-రతి వ్యక్తం చేసింది. మోహన్ జునేజా కర్ణాటకలోని తుమ్‌కూర్ జిల్లాలో జన్మించాడు. 'చెల్లాట' సినిమాతో ఈయనకు కన్నడలో మంచి గుర్తింపు వచ్చింది. ఒక విధంగా ఈయన కెరీర్‌కు ఈ చిత్రం మంచి బ్రేక్ ఇచ్చింది. ఈ చిత్రంలో మోహన్ కమెడీయన్ పాత్రలో నటించాడు. దీంతో పాటుగా 'మస్తీ', 'రామ్‌లీలా','బచ్చన్', 'కేజీఎఫ్' వంటి సినిమాలో మంచి నటుడుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. కేజీఎఫ్ చిత్రంతో ఈయనకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. 'గ్యాంగ్‌తో వచ్చే వాడు గ్యాంగ్ స్టర్.. కానీ అతనొక్కడే వస్తాడు, మాన్‌స్టర్' అంటూ చెప్పిన డైలాగ్ ఈయనకు తెలుగులో మంచి పాప్యులారిటీని తెచ్చిపెట్టింది.

### విశాఖ బీచ్‌లో రామ్‌చరణ్ షూటింగ్



క్రియేటివ్ జీనియస్ శంకర్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఆర్సీ 15 చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ మూవీ నిర్మాత దిల్ రాజు సంస్థ శీవెంకటేశ్వర క్రియేషన్స్‌కు 50వ సినిమా కావడం విశేషం. రామ్‌చరణ్ ఇందులో విభిన్నపాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ విశాఖ బీచ్‌లో జరిగిందని సమాచారం. దిల్ రాజు ఏమాత్రం ఆలోచించకుండా పాన్ ఇండియన్ రేంజ్‌లో నిర్మిస్తున్నారు. ఇందులో చరణ్ రెండు విభిన్నమైన పాత్రల్లో నటిస్తున్నట్టు సమాచారం. తండ్రీకొడులుగా కనిపించనున్న చరణ్.. ఓ పాత్రలో పొల్టీషియన్‌గా, మరో పాత్రలో ఐఏఎస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడట. అయితే, ఆర్సీ 15 కొత్త షెడ్యూల్ ఇటీవలే వైజాగ్‌లో ప్రారంభమై శరవేగంగా చిత్రీకరణ సాగుతోంది. ఈ షెడ్యూల్‌లో తాజాగా హీరోయిన్ కియారా అద్వానీ కూడా జాయిన్ అయినట్టు తెలుస్తోంది. చరణ్‌కు సంబంధించిన కాలేజ్ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలను.. ఆర్కే బీచ్ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలను.. అలాగే, చరణ్ -÷ఫైటర్ మధ్య యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించినట్టుగా సమాచారం. ఇదే క్రమంలో చరణ్ - కియారాలపై బీచ్‌లోనూ కొన్ని సీన్స్ చిత్రీకరించారట.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com